నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్

నారాయణపేట

శనివారం 25 నవంబర్ 2023 SATURDAY, NOVEMBER 25, 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు PAGES : 12


# మిగిలింది నాలుగు రోజులే..

వివరాలు 5లో..



- కేటీఆర్ రోడ్‌షోకు నీరా'జనం'
- కాంగ్రెస్, బీజేపీ సభలు ఫ్లాప్
- రెండు పార్టీల నేతల్లో టెన్షన్
- ఉమ్మడి జిల్లాలో పొలిటికల్ హీట్

## ఉమ్మడి జిల్లాలో ఊపందుకున్న ప్రచారం

- దూకుడు పెంచిన బీఆర్ఎస్
- గడప గడపకూ సకుటుంబ సమేతంగా..
- 12 సెగ్మెంట్లలో విజయవంతమైన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన ప్రచార పర్వానికి ఇంకా నాలుగు రోజులే మిగిలింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో ప్రచారం ఊపందుకున్నది. ఎక్కడ చూసినా మైకులు హోరెత్తుతున్నాయి. అందరికంటే ముందుగానే బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడంతోపాటు క్యాంపెయిన్ ప్రారంభించింది. ఇప్పటికే ఐదు జిల్లాల పరిధిలోని 12 నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి.. గురువారం మక్తల్‌లో గులాబీ పారీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు జనం బ్రహ్మరథం పట్టారు. నిత్యం గడప గడపకూ అభ్యర్థులు సకుటుంబ సపరివార సమేతంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ మరోసారి అవకాశమిస్తే మరింత ప్రగతి చేస్తామని ఓటర్లను అభ్యర్థిస్తుండగా.. నీరా'జనం' పలుకుతున్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. 'ఎక్కడ చూసినా గులాబీల జెండలే రామక్క' అన్న పాట మార్మోగుతున్నది. ప్రచారంలో కారు దూకుడు పెంచితే కాంగ్రెస్, బీజేపీ మాత్రం వెనుకబడ్డాయి. ఆయా పార్టీల అధినేతల పర్యటనలు, సభలు జనం లేక అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. దీంతో పార్టీ క్యాడర్‌లో టెన్షన్ మొదలవగా.. ఉమ్మడి జిల్లా పొలిటికల్ హీటెక్కింది.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



# కరెంట్ షాక్ ఇస్తాం

- హస్తానికి ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..
- ఎవుసం చేసేటోళ్లకైతే కరెంట్ గురించి తెలుస్తది
- 3 గంటల సరఫరా ఏ మూలకూ సరిపోదు
- 10 హెచ్‌పీ మోటర్లతో ఆర్థికభారం తప్పదు
- రేవంత్‌రెడ్డి.. నువ్వొద్దు.. నీ కరెంట్ వద్దంటున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులు

సెంటర్ స్ప్రెడ్‌లో..

*కాంగ్రెస్ నేతలు తలా తోక లేని ప్రకటనలపై ఉమ్మడి జిల్లా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పడే గిన్ని మాట్లాడుతున్న ఆ పార్టీ అధికారంలోకి వస్తే ఆగం కావాల్సిందేనని ఆందోళన చెందుతున్నారు. వారెప్పుడైనా ఎవుసం చేశారా..? పంటలు పండిస్తే కష్టం గురించి తెలుస్తది.. వారు చెప్పే 3 గంటల కరెంట్ ఏ మూలకూ సరిపోదు. ఇక 10 హెచ్‌పీ మోటర్లతో ఆర్థిక భారం తప్పదని వాపోతున్నారు. అందుకే వారికి ఓటేస్తే కరెంట్ షాక్ తగలడం ఖాయమని హెచ్చరిస్తున్నారు. రేవంత్ నువ్వొద్దు.. నీ కరెంట్ వద్దు.. హస్తం పార్టీ మాటలు నమ్మి ఓట్లేస్తే ఎన్నటి బాధలు తప్పవన్నారు. రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని, బీఆర్ఎస్‌కే ఓటేసి గెలిపిస్తామని మద్దతు పలుకుతున్నారు.*

*- మహబూబ్‌నగర్ నెట్‌వర్క్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ)*






# పోర్టల్ పోతే పట్వారీలే..

- ధరణి తొలగిస్తే మళ్లీ పటేళ్ల వ్యవస్థకు బీజం
- రైతులను ఆగం చేసేలా కాంగ్రెస్ ప్రకటనలు
- ఆ పార్టీని నమ్మితే నట్టేట మునుగుడు ఖాయం
- రేవంత్ వ్యాఖ్యలపై కన్నెర్ర చేస్తున్న కర్షకులు
- ధరణే బాగుందంటున్న ఉమ్మడి జిల్లావాసులు

6

*భూ పంచాయితీలకు చెక్ పెడుతూ నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తున్న ధరణిపై కాంగ్రెస్ నేతలు అక్కసు వెల్లగక్కారు. తాము అధికారంలోకి వస్తే పోర్టల్‌ను బంగాళాఖాతంలో విసిరేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుండడం రైతులను ఆందోళనకు గురి చేస్తున్నది. మళ్లీ పటేళ్లు, పట్వారీ వ్యవస్థకు బీజం వేసేందుకే వారి తాపత్రయమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ వ్యాఖ్యలు నమ్మి ఆ పార్టీకి ఓటేస్తే నట్టేట ముంచుడు ఖాయమని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి బాగుందని, నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తవుతున్నాయని సంతోషం వెలిబుచ్చుతున్నారు.*

*- మహబూబ్‌నగర్ నెట్‌వర్క్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ)*

# మైనార్టీల సంక్షేమం పట్టని రేవంత్

- దేశంలో సెక్యులర్ సీఎం కేసీఆర్
- ముస్లింల మనోభావాలు దెబ్బతీసిన కాంగ్రెస్
- హోం శాఖ మంత్రి మహమూద్ అలీ
- కులాలు, మతాల పేరిట చిచ్చుపెట్టే వారితో జాగ్రత్త
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మైనార్టీలతో ఆత్మీయ సమ్మేళనం

12

*టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి మైనార్టీల సంక్షేమం పట్టదని, ఓ మైనార్టీ సోదరుడు ఆయనకు టోపీ పెట్టడానికి వస్తే తీసేశారని హోం శాఖ మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో ముస్లింలతో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ దేశంలోనే సెక్యులర్ సీఎం కేసీఆర్ అని అన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకున్నదన్నారు.*

*- మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 24*




మంత్రి మహమూద్ అలీకి 'మహబూబ్‌నగర్ ప్రగతి'పై రూపొందించిన పుస్తకాన్ని చూపిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

# గ్యారెంటీలను నమ్మితే మోసపోవుడే..

12

- కర్ణాటకలో లేని వాటిని ఇక్కడెలా అమలు చేస్తరు..?
- ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు
- దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాల అమలు
- భూగర్భ, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి